తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
5 జనవరి 2026
పేజీలు : 08

# ఆదివాసీ బీజాల సుందర శిల్పాలతో
# సమ్మక్క సారలమ్మ ఆలయ ప్రాంగణం

- గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు శాశ్వత చిరునామా
- చరిత్రలో కని విని ఎరుగని రీతిలో మేడారం జాతర నిర్వహణ
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

ములుగు బ్యూరో, జనవరి 4 (జనంసాక్షి) : ఆదివాసీ బీజాల సుందర శిల్పాలతో మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ ప్రాంగణం గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు శాశ్వత చిరునామగా నిలుస్తుందని,చరిత్రలో కనీ విని ఎరుగని రీతిలో ప్రజా ప్రభుత్వం మేడారం జాతరను నిర్వహించడానికి సంకల్పించుకుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం నకు హెలికాప్టర్ లో చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ





మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,మహబూబాబాద్ ఎస్పీ శబరిష్, భూపాలపల్లి ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా,పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.

వార్త మెయిన్ 7లో

# జాతీయస్థాయిలో ఆల్ ఇండియా 50వ ర్యాంక్

- సాధించిన శార్వాణి ఇంగ్లీష్ మీడియం విద్యార్థి




చెన్నూర్ జనవరి 4 (జనం సాక్షి) : నేషనల్ ఎంట్రన్స్ టెస్ట్ ఫర్ శ్రేష్ట నెట్స్2026 ప్రవేశ పరీక్షలో జాతీయస్థాయిలోసత్తా చాటిన శార్వాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థి దుర్గం సుమిత్ ప్రతి సంవత్సరం కేంద్ర సామాజిక న్యాయ సాధికార మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో శ్రేష్ఠ ప్రవేశ పరీక్ష నిర్వహించి దేశంలోని ఎస్సి బాల బాలికలకు సీబిఎస్ఇ అనుబంధ ప్రైవేట్ విద్యా సంస్థలో 9,11 తరగతులలో 3000 ప్రతిభ గల విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తారు.మా పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి దుర్గం. సుమిత్ ప్రవేశ పరీక్షలో 400 మార్కులకు 256 మార్కులు, ఆల్ ఇండియా 50వ ర్యాంక్ సాధించిన పాఠశాల కరస్పాండెంట్ మేడ శ్రావణ్ రెడ్డి మార్గదర్శకత్వంలో ఉపాధ్యాయ బృందం కృషి ఉంది. విజయం సాధించి పాఠశాలకు గర్వ కారణమైన దుర్గం. సుమిత్ ను చెన్నూర్ పట్టణ సిఐ దేవేందర్ రావు, చేతుల మీదుగ బహుమతి ప్రధానోత్సవం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మేడే శ్రావణ్ రెడ్డి కరాటి మాస్టర్ రామగిరి స్వామి, యోగా మాస్టర్ మోర్ల మధూకర్ ఉపాధ్యాయులు నాగుల మహేష్, అనూష, రజిత, చంద్రయ్య, లక్ష్మి నివాస్, రాకేశ్, లక్ష్మన్, సతీష్, సుప్రియ, రమాదేవి, మనీషా, శ్రీకాంత్, రమేష్, శ్రావణి దామోదర్, శ్రిజన్, సాత్రిక, సుజాత, సమత, వీణ పాల్గొన్నారు.



# అంధ విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలి

- ఆదర్శ అంధుల పాఠశాలలో డా.లూయిస్ బ్రెయిలీ జయంతి ఉత్సవాలను ప్రారంభించిన మేయర్ కలెక్టర్ కమిషనర్
- అంధ విద్యార్థుల ప్రతిభ కు ముగ్ధులైన జిల్లా కలెక్టర్

వార్త మెయిన్ 3లో

# పాములపై నిఘా పెట్టే సర్పెంట్ ఈగల్



**ఆదిలాబాద్ ప్రతినిది, (జనంసాక్షి):** ఈ చిత్రంలో కనిపిస్తున్న పక్షి పేరు క్రెస్టెడ్ సర్పెంట్ ఈగల్ ఇది గద్ద జాతిలో ఓ రకంకు చెందినది. ఇవి ఎక్కువగాదట్టమైన అటవీప్రాంతంలో మాత్రమే కనిపిస్తుంటాయి. ఇవి ఎక్కువగా పాములు, బల్లులను వేటాడి ఆహారంగా తీసుకుంటాయి. ఇవిఅడవుల్లో ఎత్తయిన చెట్ల మీద కూర్చుండి పాముల కదలికలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ పాములు కనిపిస్తే వెంటనే కిందుకు వాలి అమాంతం రెండు కాళ్ళతో పామును ఎగిరేసుకుపోతాయి. ఈ చిత్రం ను ఉమ్మడి అదిలాబాద్ జిల్లాకు చెందిన ప్రముఖ వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ లింగంపల్లి కృష్ణ ఆదివారం ఖండాలఅడవుల్లో తన కెమెరాలో బంధించాడు.

# కార్పొరేషన్ లోని అన్ని డివిజన్లకు బీజేపీ పోటీ



**శ్రీరాంపూర్(జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికలలో మంచిర్యాల కార్పొరేషన్ లోని అన్ని డివిజన్లలో బిజెపి పోటీ చేస్తుందని శ్రీరాంపూర్ జోన్ అధ్యక్షుడు సత్రం రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలలో పార్టీకి ప్రజల నుంచి విశేష ఆదరణ లభించిందని. కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేసే పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని సూచించారు. పార్టీలో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ, కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిని గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పబ్బతినేని కమలాకర్ రావు, కార్పొరేషన్ ఎన్నికల జోన్ అధ్యక్షులు దూట రాజకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామ్రాజ రమేష్, మల్క రాజేశం, మల్లోత్ జ్యోతి, శ్రీరాంపూర్ జోన్ ప్రధాన కార్యదర్శి పోన్నవేని సదయ్య, లీనియర్ నాయకులు మిట్టపల్లి మొగిలి, శక్తి కేంద్ర ఇన్చార్జులు ,బూత్ అధ్యక్షులు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో యూరియా- ఏవో వేణు



**గంగారం జనవరి 4 (జనం సాక్షి)** గంగారం మండల రైతు లకు పంటల సాగుకు సరిపడా యూరియా నిల్వలు అందు బాటులో ఉన్నాయని ఏవో వేణు యాదవ్ అన్నారు. యూరియా విషయమై రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. ఎరువు లను రైతుల పంటల సాగు విస్తీర్ణానికి అనుగుణం గా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. రైతులు పంటలకు మాత్రమే యూరియా వాడాలని ఇతర అవసరాలకు వాడకుండా చూడాలని సూచిం చారు. మండలంలోని అన్ని సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా అందుబా టులో ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సంతోష్, డీలర్ శ్రీను, కోమట్లగూడెం ఉప సర్పంచ్ రాధారపు కొమురయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మను దర్శించుకున్న: సత్యనారాయణ గౌడ్

**సారంగాపూర్,జనవరి4(జనం సాక్షి)** నిర్మల్ జిల్లా వశిష్ట విద్యా సంస్థల అధినేత సత్య నారాయణ గౌడ్, ఆదివారం సారంగాపూర్ మండల కేంద్రంలో రేణుక ఎల్లమ్మ ఆలయంలో మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో వారికి శాలువాతో సన్మానించి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్, చంద్రమోహన్ గౌడ్, తదితరున్నారు.



# గ్రీన్ వుడ్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి ముగ్గుల పోటీలు



**మహదేవపూర్ :జనవరి 4 (జనం సాక్షి).** మహదేవపూర్ గ్రీన్ వుడ్ కాన్సెప్ట్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గ్రీన్ వుడ్ పాఠశాలలో ఆదివారం రోజున ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలు పాఠశాల ఆవరణలో రంగు రంగుల ముగ్గులతో వివిధ రకాల ఆహ్లాదకరమైన కార్యక్రమాలు భోగి మంటలు. పాల పొంగులు హరిదాసులు గాలిపటాలు మొదలైన కార్యక్రమాలతో కళకళలాడింది. విద్యార్థులు తమ సృజనాత్మకను సాంప్రదాయ అలా ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారు. వివిధ తరగతుల విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి పాల్గొని సాంప్రదాయ రూపాలు ప్రకృతి దృశ్యాలు. పండుగ విశిష్టతను ప్రదర్శించే ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులు భారతీయ సాంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన పెంపోదిచడంలో ఎంతోదోహదపడుతాయనిఅన్నారు . ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి రూ. 2016. మచ్చసౌజన్య. రేండవ బహుమతి రూ. 1516 . చల్లూరికల మూడవ బహుమతి రూ. 1016 .పోటురజిని గెలుపోందారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సవాన్ని ఐక్యతను పెంచి సంక్రాంతి పండుగ ఆనందాని మరింత పెంచింద ని కరస్పాండెంట్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీర్ల శ్రీనివాసరెడ్డి. డైరెక్టర్ ఆకుతోట రాజకుమార్. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో వెనిజులాపై అమెరికా దాడికి నిరసన




**హనుమకొండ ప్రతినిధి జనవరి 4 (జనం సాక్షి)** :వెనిజులాకు మద్దతుగా ఆ దేశంపై అమెరికా చేసిన తాజా దాడికి నిరసనగా, ఇండియన్ సొసైటీ ఫర్ కల్చరల్ కో–ఆపరేషన్ అండ్ ఫ్రెండ్షిప్ ఆధ్వర్యంలో వరంగల్, హనుమకొండ జిల్లా కౌన్సిల్ సహకారంతో హనుమకొండ జిల్లా నక్కలగుట్టలో ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనేక మంది స్థానిక కార్యకర్తలు, వివిధ రాజకీయ, సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. వెనిజులా దేశ సార్వభౌమత్వాన్ని హరించేవిధంగా, అలాగే అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన కుటుంబ భద్రతకు ముప్పుగా మారిన అమెరికా సైనిక చర్యలను నిరసనకారులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఇస్కఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కడారు ప్రభాకర్ రావు మాట్లాడుతూ అమెరికా చర్యలను తీవ్రంగా ఖండిస్తూ, అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన కుటుంబాన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా, హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, ఐఏఎల్ రాష్ట్ర కార్యదర్శి భీమనాదం శ్రీనివాస్, ఇస్కఫ్ జిల్లా అధ్యక్షుడు సి. వై. రఘవరావు, జనరల్ సెక్రటరీ ఎన్. రాజమౌళి, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రి, కాకతీయ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ సాంబయ్య, రవిందర్ రావు, షామ్ కృష్ణ, సీనియర్ న్యాయవాదులు ఎం. రామస్వామి, ప్రభాకర్, అనుముల రమేశ్, రచయితల సంఘం నాయకులు కే. ప్రదీప్, పర్వీన్ కుమార్, శ్రీనివాస్, నాగరాజు, టి. జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మునిసిపాలిటీ అభివృద్ధి సాధ్యం



## తొర్రూరు మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరాలి

**తొర్రూరు , జనవరి 4 (జనం సాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హమ్యా నాయక్ అన్నారు. జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అధ్యక్షతన ఆదివారం పట్టణంలోని 14వ వార్డులలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అభివృద్ధి జరగలేదని, అర్హులకు సంక్షేమ పథకాలు అందలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో తొర్రూరు మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు, తెల్ల రేషన్ కార్డులు అందించడం జరిగిందని, రెండో విడతలో లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామన్నారు. త్వరలో పేదలను ఎంపిక చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతుల మీదుగా పట్టాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నాడని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డిలు కోట్లాది రూపాయలు మంజూరు చేసి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు చేస్తున్నారని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య, చాపల బాపురెడ్డి, డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు, మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగా సురేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, కంచర్ల వెంకట చారి, నాయకులు గుండాల నరసయ్య, జలకం శ్రీనివాస్, నర్కూటి గజానంద్, దొంగలి రేవతి శంకర్, బిజ్జాల అనిల్, కుషాల్, ముద్దసాని సురేష్, వెలుగు మహేశ్వరి, గూడెల్లి రామచంద్రయ్య, అమల, మనోహర్, మహేష్ యాదవ్, రమేష్, కుమార్ యాదవ్, నడిగడ్డ మధు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ పెన్షనర్ల సంక్షేమానికి కృషి చేస్తా.. ఎంపీ డా.కడియం కావ్య




హనుమకొండ ప్రతినిధి జనవరి 4 (జనం సాక్షి) :హనుమకొండ లోని రిటైర్డ్ కళాశాల అధ్యాపకుల పెన్షనర్స్ డే ఢ డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి తో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రిటైర్డ్ కళాశాల అధ్యాపకుల సేవలను స్మరించుకొని వారి అనుభవాలు సమాజానికి ఎంతో మార్గదర్శకమని ఎంపీ పేర్కొన్నారు. అనంతరం డైరీని ఆవిష్కరించి, సంఘ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ,. పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. రిటైర్డ్ కళాశాల అధ్యాపకులు విద్యా రంగానికి అందించిన సేవలు అమూల్యమైనవని, వారి కృషి వల్లే అనేక మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగారని తెలిపారు. పదవీ విరమణ అనంతరం కూడా అధ్యాపకులు తమ జ్ఞానం, అనుభవాలను సమాజహితానికి వినియోగించుకోవడం అభినందనీయమని అన్నారు. పెన్షనర్ల సంక్షేమానికి మరింత కృషి చేస్తానని ఎంపీ స్పష్టం చేశారు. రిటైర్డ్ కళాశాల అధ్యాపకుల సంఘ భవన అభివృద్ధికి 10 లక్షల నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రస్తుతం లీజుపై ఉన్న భవనాన్ని మరో 30 సంవత్సరాల పాటు లీజు పొడిగించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. సీనియర్ సిటిజన్స్ అందరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా మహిళలు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ పులిసారంగాపాని, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు, సెక్రటరీ మల్లారెడ్డి, ఫైనాన్స్ సెక్రటరీ సెక్రెటరీ రాజయ్య, జాయింట్ సెక్రెటరీలు కృష్ణమూర్తి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ స్ఫూర్తి రక్షణ ఉద్యమంలో ఇస్కఫ్ పాత్ర అమోఘం



**హైకోర్టు అడ్వకేట్, రాష్ట్ర ఇస్కఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కడారి ప్రభాకర్ రావు**

హనుమకొండ ప్రతినిధి జనవరి 4 (జనం సాక్షి) :దేశంలో రాజ్యాంగ విలువలైన ప్రజాస్వామ్యం, న్యాయవ్యవస్థ, లౌకిక విధానం, అందరికీ విద్య, వైద్యం, సమ న్యాయము, సంస్కృతుల మధ్య పరస్పర గౌరవము పరిరక్షింపబడాలని ఇండియన్ కల్చరల్ కోఆపరేటివ్ సొసైటీ ఉద్యమిస్తుందని హైకోర్టు న్యాయవాది,రాష్ట్ర ఇస్కఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కడారి ప్రభాకర్ రావు తెలిపారు. ఆదివారం ఎర్రం శెట్టి రాఘవరావు అధ్యక్షతన హనుమకొండలోని హరిత హోటల్లో ఇస్కఫ్ జనరల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కడారి ప్రభాకర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగ స్ఫూర్తి పరిరక్షణ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో భిన్న సంస్కృతులు, అనేక ప్రాంతాలు,విభిన్న భాషలు, మతాలు ఉన్న ఈ విశ్వంలో ఐక్యత స్నేహ బంధాలను పెంపొందించుటకు ఇస్కఫ్ కృషి చేస్తుందన్నారు. వెనుజులా దేశ అధ్యక్షున్ని వారి సహచరురాలని ఎత్తుకెళ్లడం అంతర్జాతీయ గుండాయిజం అని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వల్లి ఉల్లాఖాద్రి, జిల్లా నాయకులు దొమ్మాటి ప్రవీణ్ కుమార్, ప్రొఫెసర్ సమ్మయ్య,ప్రొఫెసర్ రవీందర్, న్యాయవాది భీమనాదం శ్రీనివాస్, కామెర వెంకటరమణ, కేడల ప్రసాద్, గోలి సురేందర్ రెడ్డి, మద్దెల కుమారస్వామి, మాదాసి బాబు తదితరులు పాల్గొన్నారు అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కమిటీ గౌరవ అధ్యక్షులుగా పి సమ్మయ్య, ప్రొఫెసర్ పి. రవీందర్, జిల్లా అధ్యక్షులుగా ఎర్రం శెట్టి శ్రీ రాఘవరావు,ఉపాధ్యక్షులుగా దొమ్మాటి ప్రవీణ్ కుమార్, వి. శ్యామ్ కిషోర్, అనుమాండ్ల రమేష్, ఆర్. ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా నేదునూరి రాజమౌళి, సహాయ కార్యదర్శులుగా మదాసి బాబు, వి. శ్రీరాములు,ప్రదీప్ కుమార్ గూడెం సునీత,కోశాధికారిగా ఎండి ఉస్మాన్ పాషా,8 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## అగ్నికి ఆహుతి సర్వం కోల్పోయిన ఆ కుటుంబానికి ఆర్థిక సాయం



గంగారం జనవరి 4 (జనం సాక్షి)తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు గంగారం మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు శుక్రవారం గంగారం మండలంలో ని మడగూడెం గ్రామపంచాయతీ నందు ప్రమాదవశాత్తు ఇల్లు కాలిపోయిన యాప కిరణ్ కుటుంబానికి నిత్యవసర సరుకులు బియ్యం, పప్పులు, కూరగాయలు,ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నికి ఆహుతి అయి సర్వం కోల్పోయిన కుటుంబం తమ వస్తువులు , బట్టలు, నగదు, ముఖ్యమైన పత్రాలు, నగలు వంటివన్నీ కోల్పోవడం వల్ల తీవ్ర ఆర్థిక, మానసికంగా ఇబ్బంది పడుతున్నారు, ఇన్ని సంవత్సరాల కష్టం, నిర్మించుకున్న ఇల్లు, ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారు, స్వచ్ఛంద సంస్థల సహాయం కోసం ఎదురుచూస్తారు. కావున ఈ కుటుంబానికి అండగా నిలబడడానికి ముందుకు రావాల్సిందిగా మేధావులకు, ఉద్యోగులకు, వ్యాపారస్తులకు , మానవతా దృక్పథంతో ఎవరైనా ఈ కుటుంబానికి తమకు తోసినంత ఆర్థిక సాయం చేసి వారికి అండగా నిలబడాలని మనసారా ప్రార్థిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మడగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఈసం సురేష్, ఉపసర్పంచ్ దుర్గారావు శ్రీలత, మాజీ సర్పంచ్ సుంచ వెంకటలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్గం లవ్వయ్య, యాప అశోక్ , సమ్మయ్య, మోకాళ్ళ రాజు, దుర్గం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షలు



వరంగల్ ఈస్ట్, జనవరి 04 (జనం సాక్షి)రోడ్డు భద్రత మాసోత్సవం 2026 లో భాగం గా ఈ రోజు అనగా ఆదివారం రవాణా శాఖ కార్యాలయం నందు హెవీ గూడ్స్ వెహికల్, మీడియం గూడ్స్ వెహికిల్స్ డ్రైవర్స్ లకు మరియు ఆటో డ్రైవర్స్ లకు ఉచిత కంటి పరీక్ష జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మరియు వారి సిబ్బంది పర్యవేక్షణలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో దాదాపుగా 150 మంది డ్రైవర్ లకు ఉచిత కంటి పరీక్ష ను చేయడం జరిగినది.ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశము-వయసుతో పాటుగా దూర దృష్టి లోపించి ఆక్సిడెంట్ జరిగే ప్రమాదం ఉన్నందున డ్రైవర్ లకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి ఎస్. శోభన్ బాబు మరియు ఏఎంవిఐ ఉదయ్ కుమార్ మరియు రవాణా శాఖ సిబ్బంది తో పాటు డి ఎం చ్ ఓ వారి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## మానవత్వం చాటుకున్న టేకుమట్ల ఎస్సై సుధాకర్



టేకుమట్ల జనవరి 04 జనంసాక్షి టేకుమట్ల మండల కేంద్రంలో గత కొన్ని రోజుల క్రితం టేకుమట్ల గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ అయినా కొండ్ర తిరుపతి పూరి గుడిసె షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా కాలిపోయినా ఈ విషయం తెలుసుకున్న టేకుమట్ల ఎస్సై సుధాకర్ సార్ 5000/- రూ" ఆర్థిక సహాయం అందజేశారు అనంతర ఎస్ఐ మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్య వచ్చిన నేను న్నానని ముందుకు వస్తున్న ఎస్ఐ సుధాకర్‌ను టేకుమట్ల మండల ప్రజలు అభినందిస్తున్నారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కె ఆర్‌దిలీప్ రాజు జన్మదిన వేడుకలు



పర్వతగిరి,జనవరి 4,(జన ంసాక్షి)ఆదివారం రోజు పర్వతగిరి మండల కేంద్ర ంలోని కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ ఆధ్వర్యంలో కె ఆర్ నాగరాజు తన యుడు,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కెఆర్ దిలీప్ రాజు జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్,పర్వతగిరి గ్రామ సర్పంచ్ చీదురు శంకర్, పర్వతగిరి పట్టణ అధ్యక్షులు కుసం రామచందర్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి మాజీ ఎంపీటీసీ బొట్ల మహేంద్ర,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరెడ్ల సూరయ్య,ఐనవోలు దేవస్థానం డైరెక్టర్ దారం పూర్ణచందర్,రోళ్ళకల్ గ్రామ సర్పంచ్ మంగ్యా నాయక్, నారాయణపురం గ్రామ సర్పంచ్ జంపా నాయక్, యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల ఉపాధ్యక్షులు మూడు దేవరాజ్,మహమ్మద్ సర్వర్,నిఖిల్ రావు,మైనార్టీ నాయకురాలు సుల్తానా,చిన్న పెల్లి ఎల్లయ్య, జనగం శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మైనార్టీ సెల్ కాటారం మండల అధ్యక్షుడిగా షేక్ మున్వర్



కాటారం జనవరి 4( జనం సాక్షి ): కాటారం మండల మైనార్టీ సెల్ కాటారం మండలం అధ్యక్షుడిగా పార్టీ ఇంచార్జ్ పుట్ట మధుకర్ గారి ఆదేశాల మేరకు కాటారం మండలం గారెపెల్లి గ్రామానికి చెందిన షేక్ మున్వర్ నుమైనార్టీ సెల్ మండల అధ్యక్షుడిగా నియమించినట్లు తెలిపారు, మైనార్టీ పక్షాన సేవలందిస్తూ అందరికీ అందుబాటులో ఉంటూ నా తోటి పరిష్కారమయ్యే సమస్యలను తీరుస్తానని అన్నారు. పార్టీకి అన్ని వేళల అండగా ఉంటూ ప్రజలకు సహకరిస్తానని తెలిపారు. ఈ నియమకానికి సహకరించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జోడు శ్రీనివాస్ మండల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు .

## యూరియా కొరత లేదు రైతులకు అందరికీ అందుతుంది

### జిల్లా వ్యవసాయ అధికారి బి సరిత



**మరిపెడ జనవరి 4 (జనంసాక్షి)**మరిపెడ మండలంలో యూరియా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఆదివారం జిల్లా వ్యవసాయ అధికారి బి సరిత సందర్శించడం జరిగింది రైతులు ఎవరు కూడా ఆందోళన చెందకూడదనీ యూరియా అందరికీ అందుతుంది అని ప్రతి రైతుకి యూరియా అందించడమే ప్రభుత్వ ధ్యేయం అని రైతులెవ్వరు కూడా అధైర్య పడొద్దు మీకు ఇస్తున్న యూరియా దఫళ వారీగా ఉపయోగించుకోండి అన్నారు దానితోపాటు నానో యూరియా గురించి రైతులకు అవగాహన కల్పించారు  కావున తప్పుడు ప్రచారాలకు తావు లేకుండా అలాంటి వచ్చిన రైతులు నమ్మవద్దని ప్రతి రైతుకు యూరియా అందడం జరుగుతుందనీ అన్నారు మరిపెడలో ఉన్న నిలువలపై ఆరా తీశారు  రైతులెవ్వరు కూడా రోడ్లపై రాకూడదనీ ముఖ్యంగా మండల కేంద్రానికి రాకూడదనీ తమ తమ గ్రామాలలో మీ విలేజ్ లోనే కౌంటర్లు పెట్టిరైతులకు ఎక్కడైనా యూరియా అందించడం జరుగుతుందనీ అన్నారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.విరాసింగ్ మరియు ఏవోలు పాల్గొనడం జరిగింది

## బిఆర్ఎస్ మున్సిపల్ విస్తృత స్థాయి సమావేశం




**బెల్లంపల్లి, జనవరి 4, (జనం సాక్షి)**బెల్లంపల్లి పట్టణంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతున్న ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, రానున్న కాలంలో వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అందరు సమన్వయంతో పని చేసి అన్ని వార్డుల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. ఈసమావేశంలో బిఆర్ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నూనెటి సత్యనారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సుదర్శన్, బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు బడికెల శ్రావణ్, పట్టణ యూత్ అధ్యక్షుడు సబ్బని అరుణ్, మాజీ ప్రజాప్ర తినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాలలో సత్యసాయి నామస్మరనే లక్ష్యం

### జిల్లా అధ్యక్షుడు భీమ్ సింగ్



**ఖానాపూర్ జనవరి 04 (జనం సాక్షి)**మారుమూల గ్రామాలలో శ్రీ సత్య సాయి నామస్మరణనే లక్ష్యంగా పెట్టుకొని మారుమూల గ్రామాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శ్రీ సత్యసాయి సేవా సంస్థ జిల్లా అధ్యక్షుడు భీమ్ సింగ్, కన్వీనర్ రత్నాకర్ రావులు తెలిపారు. ఆదివారం శ్రీ సత్య సాయి జన్మదిన పురస్కరించుకొని మండలంలోని అడవి సారంగాపూర్, జిల్లేడుకుంట, రాజులమడుగు, కొత్తవాడ గ్రామాలలో ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సూత్రాలతో పాటు భక్తి మార్గంతో సమకూరే ప్రతిఫలాలను వివరించారు. అలాగే శ్రీ సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతి పొందిన వారికి ఉచితంగా భోజన సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. అట్టి సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం చలి తీవ్రత దృష్ట్యా 80 మంది ఆదివాసులకు దుప్పట్ల పంపిణీ చేసి 120 మందికి మెడికల్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థ సభ్యులు నర్సారెడ్డి, మధుకర్ రావుల తో పాటు గ్రామ సర్పంచ్ అంకుష్ రావు, గ్రామ కార్యదర్శిలు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు రంగం సిద్ధం

### ఈ నెలలోనే నిర్వహించేందుకు కసరత్తు

### రిజర్వేషన్లపై మల్లాగుల్లాలు

### అశల పల్లకిలో ఆశావాహులు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**రాష్ట్రంలో మరో ఎన్నికల సమరానికి సర్వం సిద్దమైంది.. మున్సిపల్ ఎన్నికలకు ముహూర్తం ఫిక్స్ అయింది..? పట్టణ ప్రజల మూడ్ ఎవరి వైపో స్పష్టం కానుంది.. పంచాయితీ ఎన్నికలు పూర్తి కావటంతో ఇక మున్సిపల్ ఎన్నికల దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.. ఈ నెలలోనే షెడ్యూల్ విడుదల.. ఆ తరువాత ఎన్నికల నిర్వహణ దిశగా ప్లానింగ్ జరుగుతోంది. ఇప్పటికే మున్సిపల్ ఎన్నికల పైన సర్వేలు పూర్తయ్యాయి.. ఏ పార్టీ వైపు ప్రజలు ఆసక్తిగా ఉన్నారో అంచనాలు వెల్లడవుతున్నాయి.. మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల దిశగా శరవేగంగా కసరత్తు జరుగుతోంది. ఈ నెల 11, లేదా 20వ తేదీలోగా నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. అందుకు తగ్గట్లుగా ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ కసరత్తు మొదలుపెట్టాయి. గడువు ముగిసిన 117 మున్సిపాలిటీ పాలక వర్గాలకు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. ఈ మేరకు ఎన్నికల సంఘం జనవరి 1న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించడంతో ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లయింది. రాజకీయ విశ్లేషకుల అంచనాల ప్రకారం ఈ నెల 10న తుది జాబితా వెలువరిస్తుంది. దీంతో ఈ నెల 11న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఒకవేళ సంక్రాంతి పండగ, సెలవుల కారణంగా కుదరకపోతే 20న విడుదల చేస్తారని సమాచారం. రాష్ట్రంలో ఇప్పటికే 120 మున్సిపాలిటీలు, 9 కార్పొరేషన్లకు జనవరితోనే పాలన గడువు ముగిసింది. అప్పటి నుంచి అవి ప్రత్యేక అధికారుల పాలనలో నడుస్తూ వస్తున్నాయి.ఖమ్మం, వరంగల్? కార్పొరేషన్లు, మహబూబ్ నగర్?, నల్గొండ జిల్లాల్లోని 2 మున్సిపాలిటీల పాలక వర్గాలకు ఏప్రిల్? వరకు గడువు ఉండటంతో మినహాయింపు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. కాగా  రాష్ట్రవ్యాప్తంగా మిగిలిన 117 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్లలో వార్డుల వారీగా ఓటర్ల జాబితా ప్రచురించాలంటూ రాష్ట్ర ఎన్నికల కమిషనర్?ఆయా కమిషనర్లు, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శికి, కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.

అటు ప్రధాన పార్టీలు మున్సిపల్ ఎన్నికల్లో ఎవరికి కలిసి వస్తుందనేది సర్వేలు చేయిస్తున్నాయి. సర్వే నివేదికలు తమకే అనుకూలంగా ఉన్నాయని కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. దీంతో ఈ ఎన్నికలను ప్రధాన పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవటం ఖాయంగా కనిపిస్తోంది.రిజర్వేషన్లపై తొలగని ఉత్కంఠ..?మున్సిపల్ ఎన్నికల్లో అత్యంత కీలకమైన రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ ప్రస్తుతం తుది దశలో ఉంది. వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల పై అధ్యయనం చేస్తున్న డెడికేటెడ్ కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా ప్రభుత్వం ముందడుగు వేయనుంది. ఈ కమిషన్ నివేదిక అందిన వెంటనే ఏయే స్థానాలను ఏ వర్గాలకు కేటాయించాలో నిర్ణయిస్తారు. రిజర్వేషన్ల విషయంలో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా ఉండేందుకు ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది. సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని పారదర్శకంగా రిజర్వేషన్లు కేటాయించడమే ఈ కమిషన్ ప్రధాన ఉద్దేశం.ఈ నెల 25లోపు ఎన్నికలు ముగిసేనా.. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడితే, ఈ నెల 25వ తేదీ నాటికి మొత్తం ప్రక్రియను ముగించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఒకవేళ 11న నోటిఫికేషన్ వస్తే, నామినేషన్ల స్వీకరణ, ఉపసంహరణ, ప్రచారానికి తక్కువ సమయం కేటాయించి, నెలాఖరు లోపు కొత్త పాలక వర్గాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీనివల్ల స్థానిక సంస్థల్లో పాలన గాడిలో పడటమే కాకుండా, అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా ఉంటుందని భావిస్తున్నారు. ఇప్పటికే క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాల గుర్తింపు వంటి ఏర్పాట్లలో యంత్రాంగం నిమగ్నమై ఉంది..

## మిత్రుడి కుటుంబానికి తోటి మిత్రుల ఆర్థిక సహాయం



**చెన్నారావుపేట, జనవరి 4 (జనం సాక్షి):** మిత్రుడి కుటుంబానికి తోటి మిత్రులు రూ.75 వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందించారు. మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన తమ చిన్ననాటి మిత్రుడు పల్లాటి లింగమూర్తి భార్య పల్లాటి సబిత విద్యుత్ షాక్ తో ఇటీవల మృతి చెందింది. ఆమె మృతితో ఇద్దరు చిన్నారులు దేవిక, సహస్రలు పెద్ద దిక్కును కోల్పోయారు.గ్రామ మాజీ సర్పంచ్ తప్పెట రమేష్ "జనం సాక్షి" దిన పత్రికలో  విద్యుత్ ఘాతంతో తల్లి మృతి.. పెద్ద దిక్కును కోల్పోయిన చిన్నారులు...అని వచ్చిన కథనాన్ని వాట్సాప్ గ్రూపుల్లో, సోషల్ మీడియాలో తల్లిని కోల్పోయిన చిన్నారులకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని పోస్టులు పెట్టి వేడుకున్నారు.దీంతో లింగమూర్తితో చదువుకున్న చిన్ననాటి మిత్రులంతా కలిసి తమ మిత్రుడి కుటుంబాన్ని ఆదుకోవాలని ముందుకు వచ్చి రూ.75 వేలను పోగుచేసి ఆర్థిక సహాయంగా అందించి తమ మిత్రుడి కుటుంబానికి పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయాన్ని అందించి పెద్ద దిక్కుగా నిలిచారు.ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు, లింగాపురం మాజీ సర్పంచ్ తప్పెట రమేష్, ముత్యాల శ్రీనివాస్, అజ్మీర సురేష్, తప్పెట రాధిక, నిమ్మనబోయిన అనిల్, మిట్టపల్లి కిషోర్, పల్లాటి రమేష్, యాదనాల కుమారస్వామి, రామగిరి రాజు,  తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్త పై చర్యలు తీసుకోవాలి

**చెన్నారావుపేట, జనవరి 4 (జనం సాక్షి):** ఆశా కార్యకర్త పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ చెన్నారావుపేట మండల ఎన్నికల అధికారి, ఎంపీడీవో వెంకటశివానంద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజకు జీడిగడ్డ తండా గ్రామానికి చెందిన గుగులోతు బొంద్యాలు, గుగులోతు లచ్చిరాంలు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మండల ఎన్నికల అధికారి, ఎంపీడీవో, వైద్యాధికారినికి వేరువేరుగా ఫిర్యాదులను అందజేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండలంలోని జీడిగడ్డ తండా గ్రామంలో ఇస్లావత్ రూపావతి ఆశా కార్యకర్తగా పనిచేస్తుంది. వైద్య శాఖలో ఆశా కార్యకర్తగా ఉద్యోగం చేస్తూ ఇటీవల జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికలలో  ఓ పార్టీ సర్పంచ్ అభ్యర్థి తరపున ఇంటింటికి తిరిగి ప్రచారం చేసింది. అంతేకాక గెలిచిన సర్పంచ్  విజయోత్సవ వేడుకలలో పాల్గొని నృత్యం సైతం చేసింది. వైద్యశాఖలో ఉద్యోగం చేసుకుంటూ ఓ పార్టీ అభ్యర్థి తరపున ప్రచారం చేయడం సరికాదని ఆమెను అడగగా నా ఇష్టం వచ్చినట్లు చేసుకుంటాను మీకు మాట్లాడే హక్కు లేదని దురుసుగా మాట్లాడిందని తెలిపారు. ఈ విషయంపై విచారణ జరిపి ఆశా కార్యకర్త విధుల నుండి రూపావతిని తొలగించి న్యాయం చేయాలని కోరుతూ ఫిర్యాదు చేసినట్లు వారు పేర్కొన్నారు.

## మామిడి రైతులకు అవగాహనా సదస్సు




**బెల్లంపల్లి, జనవరి 4, (జనంసాక్షి)**బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మం డలం చిత్తపూర్ రైతువే దికలో సోమ వారం మా మిడి రైతులకు అవగాహనా సదస్సు ఏర్పాటు చేస్తున్నట్టు ఉద్యానవన అధికారి అరుణ్ తెలిపారు. హైదరాబాద్ నుంచి ఏపీఈడీఏ ఆధ్వర్యంలో రైతులకు మామిడిలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు, మామిడి కాయల ఎగుమతిపై రైతులకు అవగాహనా కార్యక్రమం ఉంటుందని, రైతుల సౌకర్యార్థం భోజన వసతి ఏర్పాటు చేస్తున్నామని, రైతులు ఈసదా వకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# పట్టణంలో సిపిఐ శతజయంతి ఉత్సవ జీపు జాత




**బెల్లంపల్లి, జనవరి 4, (జనంసాక్షి)**బెల్లంపల్లి పట్టణంలో ఆదివారం సిపిఐ శతజయంతి ఉత్సవ జీపు జాత నిర్వహించారు. పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి అధ్యక్షతన భగత్ సింగ్ విగ్రహానికి రామడుగు లక్ష్మణ్, మేకల దాసు, గుండ మల్లేష్ విగ్రహానికి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేన శంకర్, కంట్రోల్ కమిషన్ కార్యదర్శి మిట్టపల్లి వెంకటస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కలవేన శంకర్ గారు మాట్లాడుతూ 2014 ప్రతి కుటుంబానికి 15 లక్షల ఇస్తామని, రైతు ఆదాయం రెట్టింపు చేస్తామని, ధరలు తగ్గిస్తామని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రజాకర్షిత నినాదాలతో అధికారంలోకి వచ్చిందన్నారు. స్వలాభాల కోసమై, మైనింగ్ మాఫియా కోసమై, అడవులను తెగ నరుకుతూ ప్రభుత్వ రంగ సంస్థలను బ్యాంకులు, టెలికాం, గనులను చివరకు రక్షణరంగాన్ని, పరిశ్రమలను సైతం ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతూ దేశ సంపదను కార్పొరేట్ పెట్టుబడిదారులకు కట్టు బానిసలుగా మార్చే చట్టాలు తెచ్చారని ఆరోపించారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరును మార్చుతూ జి రాంజీ ఉపాధి హామీ పథకంగా పేరు మార్చి దేశ స్వాతంత్రోద్యమంలో ముఖ్య భూమిక పోషించిన మహాత్మా గాంధీని అవమానపరుస్తూ స్వాతంత్రోద్యమంలో ఎటువంటి పాత్ర పోషించని బిజెపి ఈరోజు దేశభక్తి కోసం మాట్లాడటం శోచనీయంగా ఉందని అన్నారు. అనంతరం మిట్టపల్లి వెంకట స్వామి మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తికై నిజాంను గద్దె దించడానికి జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో 4500 మంది ప్రాణత్యాగాలతో 3000 గ్రామాల విముక్తి పది లక్షల ఎకరాల భూమిని పంచిన ఘన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది అన్నారు. ఈనెల 18న సిపిఐ శత జయంతి ఉత్సవాల బహిరంగ సభ ఖమ్మంలో జరుగుతుందని, అశేష ప్రజానీకం, కమ్యూనిస్టు కార్యకర్తలు, ఉద్యమ పార్టీల సానుభూతిపరులు, కార్మికులు, కర్షకులు, సంఘటిత, అసంఘటిత కార్మికులు అందరూ పాల్గొని భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యురాలు బొల్లంపూర్ణిమ, జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య, జాతీయ సమితి సభ్యులు అక్కపెల్లి బాపు, తాండూరు మండల కార్యదర్శి కొండు బానేష్, పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, జిల్లా సమితి సభ్యులు గుండ చంద్ర మాణిక్యం, డిఆర్ శ్రీధర్, కొంకుల రాజేష్, రత్నం రాజం బొల్లం సోని, బియ్యాల ఉపేందర్, మంతెన రమేష్, పార్టీ నాయకులు కంబాల చందు, బండారి శంకర్, రత్నం ఐలయ్య, బొంకురి రామచందర్, ఇనుముల రాయమల్లు, గుండా శంకర్, పటాకుల సౌజన్య, నస్పూరి తిరుమలేష్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

**చెన్నారావుపేట, జనవరి 4 (జనం సాక్షి):** గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని నర్సంపేట లయన్స్ క్లబ్ గ్లోరీ అధ్యక్షులు మోతె సమ్మిరెడ్డి, పాత ముగ్దుంపురం గ్రామ సర్పంచ్ ననుమాస కరుణాకర్ లు అన్నారు. ఆదివారం మండలంలోని పాత ముగ్దుంపురం గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయం వద్ద నర్సంపేట లయన్స్ క్లబ్ గ్లోరీ, వేములపల్లి మొగిలి మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో నర్సంపేటకు చెందిన ప్రముఖ వైద్యులు వజ్జ సాగర్, మోతె నవత, శంకర్, పడాల రాహుల్, ఎడ్ల రమేష్, సింధూరి, మట్ట భరత్ రెడ్డిలు పాల్గొని గ్రామస్తులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి మొగిలి మెమోరియల్ ఫౌండేషన్ అధ్యక్షులు వేములపల్లి రాజు, లయన్స్ క్లబ్ గ్లోరీ కార్యదర్శి మోతె ఇంద్రసేనారెడ్డి, ట్రెజరర్ మహమ్మద్ యాకూబ్, కాకతీయ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వీరమల్ల మాధవరెడ్డి, కూతురు వీరారెడ్డి, చెవ్వ రాజేంద్రప్రసాద్, వరంగంటి సంతోష్, బొనగాల శ్రీనివాస్, గ్రామ ఉపసర్పంచ్ అలువాల శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్‌తో మృతి చెందిన మహిళ కుటుంబానికి రూ.16 వేల ఆర్థిక సహాయం



**చెన్నారావుపేట, జనవరి 4 (జనం సాక్షి):** విద్యుత్ షాక్ తో మృతి చెందిన లింగాపురం గ్రామానికి చెందిన పల్లాటి సబిత కుటుంబానికి బిజెపి మండల, గ్రామ నాయకులు రూ.16 వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందించారు. విద్యుత్ షాక్ తో సబిత గత కొద్ది రోజుల క్రితం మృతి చెందడంతో ఆమె ఇద్దరు కుమార్తెలు దేవిక, సహస్రలు పెద్ద దిక్కును కోల్పోయారు. గ్రామ మాజీ సర్పంచ్ తప్పెట రమేష్ "జనం సాక్షి" దిన పత్రికలో విద్యుత్ ఘాతంతో తల్లి మృతి.. పెద్ద దిక్కును కోల్పోయిన చిన్నారులు...అని వచ్చిన కథనాన్ని వాట్సాప్ గ్రూపుల్లో, సోషల్ మీడియాలో తల్లిని కోల్పోయిన చిన్నారులకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని పోస్టులు పెట్టి వేడుకున్నారు. ఆమె కుటుంబానికి గ్రామస్తులు, దయార్ద్ర హృదయులు, దాతలు ఆర్థిక సహాయం చేయడానికి ఒక్కొక్కరుగా ముందుకు వచ్చారు. అదేవిధంగా గ్రామంలోని బిజెపి మండల, గ్రామ నాయకులు రూ. 16వేలు నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా ముందుకు వచ్చిన బిజెపి నాయకులకు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంక దువ్వ రంజిత్ యాదవ్, వార్డు సభ్యులు రాయరాకుల అనిత కరుణాకర్, తొర్రి రాజు, గ్రామ బిజెపి అధ్యక్షులు చీకటి చిరంజీవి, బక్కతట్ల రవీందర్, సీనియర్ నాయకులు నామోజు బ్రహ్మం, నిమ్మనబోయిన రాజు, అనిల్, యాదనాల అశోక్, కడిదల రాజు, బిజెపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధిలో యువత పాత్ర కీలకం

## సర్పంచ్ అజ్మీర రాజేందర్



**రేగొండ,డిసెంబర్ 04(జనం సాక్షి)** :సమాజాభివృద్ధిలో యువత పాత్ర కీలకం అని మండలంలోని దుంపిల్లపల్లి గ్రామ సర్పంచ్ అజ్మీర రాజేందర్ అన్నారు.ఆదివారం గ్రామంలోని సమస్యలు,అభివృద్ధి పైన గ్రామ యువకులు గ్రామ సర్పంచ్,పాలక వర్గానికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ యువకులు తెలిపిన ప్రతీ అంశా న్ని పరిశీలించి అమలు అయ్యే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధిలో యువ కులు ముందుండాలని ఆయన ఆకాంక్షించారు.కార్యక్రమంలో గ్రామ వార్డ్ సభ్యులు బటిక బాబు, శ్రీను,పల్లెబోయిన బిక్షపతి,గ్రామ యువకులు ఉన్నారు.

# టీలా వత్ తండాలో జంగిల్ కటింగ్

## గ్రామాభివృద్ధికి అడుగు ముందుకు



**మరిపెడ జనవరి 4 (జనంసాక్షి)**గాలివారిగూడెం గ్రామ పరిధిలోని టీలా వత్ తండాలో పెరిగిన అడవి మొక్కలు, ముళ్ల పొదలను తొలగిస్తూ జంగిల్ కటింగ్ పనులు చేపట్టారు. ఈ పనులను గాలివారిగూడెం సర్పంచ్ నారెడ్డి కవిత సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామయ్య, టీలా వత్ గణేష్, గ్రామ సిబ్బంది మంగిలాల్ తదితరులు పాల్గొని పనులను పర్యవేక్షించారు. తండాలో రహదారులు, నివాస ప్రాంతాల వద్ద అడవి పెరుగుదల వల్ల ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ చర్యలు తీసుకున్నట్లు వారు తెలిపారు.గ్రామంలో పరిశుభ్రత పెంపొందించడం, రాకపోకలకు సౌలభ్యం కల్పించడం, ప్రజల భద్రతను మెరుగుపరచడం లక్ష్యంగా ఈ జంగిల్ కటింగ్ చేపట్టినట్లు సర్పంచ్ నారెడ్డి కవిత పేర్కొన్నారు. ఇలాంటి అభివృద్ధి పనులు కొనసాగుతాయని ఆమె హామీ ఇచ్చారు. గ్రామస్తులు ఈ చర్యపై సంతృప్తి వ్యక్తం చేస్తూ పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఖానాపూర్ పట్టణం మున్సిపాలిటీలో ఓటర్ అవక తోక జాబితా



**ఖానాపూర్ టౌన్ జనవరి4(జనంసాక్షి)**ఈరోజు ఖానాపూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఓటర్ల జాబితాలో జరిగిన తీవ్రమైన అవకతవకలపై భారతీయ జనతా పార్టీ ఖానాపూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఖానాపూర్ పట్టణంలోని కొన్ని వార్డులకు చెందిన ఓటర్లను అక్రమంగా ఇతర వార్డులకుమార్చడం, అలాగే ఖానాపూర్ పట్టణానికి చుట్టుపక్కల ఉన్న గ్రామాల ఓటర్లను ఖానాపూర్ మున్సిపల్ వార్డులలో ఓటర్లుగా నమోదు చేయడం జరిగింది. అంతేకాకుండా, కొందరు వ్యక్తులు ఒకే ఓటు హక్కును రెండు నుంచి మూడు చోట్ల నమోదు చేయించుకున్నట్లు గుర్తించబడింది. ఈ ఓటర్లు గతంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కూడా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని బీజేపీ నాయకులు ఆరోపించారు.ఇలాంటి అక్రమ మార్పులు ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్ర భంగం కలిగించేవని, రాబోయే ఎన్నికల న్యాయసమ్మతతపై సందేహాలు కలిగిస్తున్నాయని బీజేపీ ఖానాపూర్ పట్టణ శాఖ పేర్కొంది. ఈ నేపథ్యంలో, తప్పుగా నమోదు చేసిన ఓటర్ల వివరాలను వెంటనే పరిశీలించి, అక్రమ నమోదులను తొలగించడంతో పాటు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను కోరుతూ వినతిపత్రం అందజేశారు.ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు, ఓటర్ల జాబితా శుద్ధిగా, పారదర్శకంగా ఉండేలా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా బీజేపీ ఖానాపూర్ పట్టణ శాఖ డిమాండ్ చేసింది.

# సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా కేతిరి లక్ష్మారెడ్డి

● **ఏకగ్రీవంగా ఎన్నుకున్న సర్పంచులు**

**భీమదేవరపల్లి, జనవరి 05 (జనంసాక్షి) :** భీమదేవరపల్లి మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన ఏకగ్రీవ సర్పంచ్ కేతిరి లక్ష్మారెడ్డిని సర్పంచుల ఫోరం మండల శాఖ అధ్యక్షుడిగా ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భీమదేవరపల్లి మండలం ముస్తఫాపూర్‌లోని బీఆర్‌కే ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నూతన సర్పంచుల సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేతిరి లక్ష్మారెడ్డిని గొల్లపల్లి సర్పంచ్ నేతుల చంద్ర మోహన్ ప్రతిపాదించగా మాణిక్యాపూర్ సర్పంచ్ ముద్దసాని మమత సదానందం బలపరచారు. సమావేశానికి హాజరైన సర్పంచులు చప్పట్లతో ఏకగ్రీవంగా ఆమోదం



తెలిపారు.మండల సర్పంచ్లఫోరం ఉపాధ్యక్షులుగా గద్ద కుమారస్వామి యాదవ్,బోయినీ మహేష్,గజ్జల సృజన రమేష్,గుగులోతు పూర్ణిమ రాజు నాయక్‌లను ఎన్నుకున్నారు.ప్రధాన కార్యదర్శిగా శిక ప్రదీప్, సంయుక్త కార్యదర్శిగా నేతల మోహన్, కార్యదర్శు లుగా బొల్లంపల్లి అజయ్ కుమార్,కొర్ర గోపాల్, వంగ తిరుమల,సురేష్ గౌడ్,మండల రజిత మహేష్‌లను నియమించారు. కోశాధికారిగా డప్పు శ్రీనివాస్ ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా గడ్డం సుజాత, రఘుపతి రెడ్డి,వూరడి భారతి,జైపాల్ రెడ్డి, గూడెల్లి కల్పన, తిరుపతిరెడ్డి, భూక్య సునీత,మణికంఠ, సిద్దమల్ల రమా రమేష్, మేకల వెంకన్న, బొల్లి మానస, ప్రశాంత్ గౌడ్, గోపగాని తిరుపతి గౌడ్‌లను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య, మాజీ ఎంపీపీ బొజ్జపురి అశోక్ ముఖర్జీ,మాజీ నాయకులు కొలుగురి రాజు,మంగ రామచంద్రం,ఆదరి రవీందర్,ఊస కోయిల ప్రకాష్, డబ్బా శంకర్, పిడిశెట్టి కనకయ్య, మాడుగుల గోపి, కంకల సమ్మయ్య, మాడుల చింటూ తదితరులు హాజరయ్యారు. అనంతరం లక్ష్మారెడ్డితో పాటు నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# వెనిజులా దేశ అధ్యక్షుడిని అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య

● **సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్**



**స్టేషన్ ఘన్ పూర్, జనవరి 04 (జనంసాక్షి) :** వెనిజులా దేశఅధ్యక్షుడిని అమెరికా అరెస్టుచేయ డం దుర్మార్గమైన చర్య అని ఆ దేశ అధ్యక్షుడిని వెంటనే విడుదల చేయాలని సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని సిపిఎం మండల కార్యాలయంలో మండల కార్యదర్శి మునిగెల రమేష్ మాట్లాడు తూ అమెరికా తన దుర్మార్గమైన బుద్ధిని చూపి స్తుందని వెనిజులా అధ్యక్షుడు మధురో, అతని భార్యని నిన్న ఆ దేశం పై దాడి చేసి అక్రమంగా అమెరికా పోలీసులు అరెస్టు చేయడం సరియైన చర్య కాదని అన్నారు. సిపిఎం మండల కమిటీగా ఈదుర్మార్గమైన చర్యను ఖండిస్తున్నామని అన్నా రు.ప్రజాస్వామికవాదులు ఖండించాలని కోరారు.



## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నేతలు

**చిట్యాల, జనవరి 04( జనం సాక్షి):** మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లకొండ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావుని,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భట్టు కర్ణాకర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ నాయకులు బొమ్మ కిరణ్, గోల్కొండ నాగరాజు, కట్ల మహేష్, రాంబాబు, రాజు, చిరంజీవి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెంచర్లో మేతకు వెళ్లి సుడి ఆవు మృతి

**రాయపర్తి,జనవరి 04 (జనంసాక్షి) :** వెంచర్లో మేతకు వెళ్లిన సుడి ఆవు అనుమానాస్పదంగా మృతి చెందని సంఘటన రాయపర్తి మండలంలోని శివరాంపురం గ్రామపంచాయతీ పరిధిలోని సుభాష్ తండాలో చోటుచేసుకుంది.బాధితుడు భూక్యా యాకుబ్ తెలిపిన వివరాల ప్రకారం.. రాయపర్తి మండలంలో శివరాంపురం గ్రామ పంచాయతీ పరిధిలోని సుభాష్ తండా శివారులో శ్రీనివాస్ అనే వ్యక్తికి చెందిన వెంచర్ లో ఆవు మేతకు వెళ్లగా అ ప్రాంతంలో పెంచే అగర్ వుడ్ చెట్లకు మొదలులో పురుగు మందులు పెట్టడంతో అవి తిన్నా ఆవులు జనవరి 1వ తేదీన ఒక్కటి మృతి చెందిగా,ఆదివారం ఒక్కటి మృతి చెందింది, ఇంకొక్కటి మేత మేయలేని పరిస్థితిలో వుందని వెంచర్ నిర్వాహకులు నిర్లక్ష్యం వల్లనే ఈ సంఘటన చోటు చేసుకుందని బాధితుడు వాపోయాడు. ఆవులకు వెంటనే నష్టపరిహారం రెండు లక్షల రూపాయలు అందించాలని కోరారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితులకు న్యాయం చేయాలని,అలాగే ఇలాంటి వెంచర్లు పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామస్తులు కోరారు.

# కొత్తకొండ వీరభద్ర స్వామి జాతర ఏర్పాట్లపై పర్యవేక్షణ

**భీమదేవరపల్లి, జనవరి 05 (జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి జాతర ఏర్పాట్లను ఆదివారం ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు పర్యవేక్షించారు. రానున్న జాతరకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశాలు ఉన్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు



తీసుకుంటున్నారు.జాతర నిర్వహణకు సంబంధించి ఆలయ పరిసరాలు ప్రధాన రహదారులు పార్కింగ్ స్థలాలు భక్తుల రాకపోకల మార్గాలను సీఐ పులి రమేష్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ బందోబస్తు ఏర్పాటు భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.అలాగే జాతర సమయంలో రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలను మోహరించడంతో పాటు,మహిళలు, వృద్ధులు,చిన్నారులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. శాంతిభద్రతలు పరిరక్షణలో గ్రామస్థులు,ఆలయ కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించాలని కోరారు.వీరభద్ర స్వామి జాతర సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొనాలని,పోలీసుల సూచనలను పాటిస్తూ జాతరను విజయవంతం చేయాలని సీఐ పులి రమేష్ తెలిపారు.ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

# హోటల్ శంకర్‌కు పలువురు నివాళులు

**ఖానాపురం, జనవరి 4(జనంసాక్షి):** ఖానాపురం గ్రామానికి చెందిన హోటల్ (తూనం) శంకర్ మండల, గ్రామ ప్రజలకు సుపరిచితుడు హోటల్ పేరునే తన ఇంటి పేరుగా మార్చి అకాల మరణం చెందిన హోటల్ (తూనం) శంకర్ అనారోగ్యంతో బాధపడుతూ అకాల మరణం చెందగా ఖానాపురం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సర్పంచ్ దాసరి రమేష్,మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉప్పు రాజు గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చిక అశోక్, మాజీ ఎంపిటిసి బోడపూలు నాయక్ నాయకులు అజహర్, తరాల శ్రీనివాస్, వడ్డే రాజశేఖర్, తోటకూరీ కిషన్, డెంకల



వెంకటేశ్వర్లు గంగాపురం రాజు, మల్లం దర్గయ్య, ఓర్సు రవి తూనం నాగరాజు, మడత బిక్షపతి, చాగంటి వెంకటేశ్వర్లు బోడ దేవా, చెన్నూరు సత్యం, కుందనపెల్లి సుధాకర్, మలికంటి వెంకన్న, తోటకూరి కుమారస్వామి ,కుందనపెల్లి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ తొర్రూర్ మున్సిపాలిటీ ఎన్నికల సన్నాక సమావేశం

**తొర్రూరు, జనవరి 4 (జనం సాక్షి) :** భారతీయ జనతా పార్టీ తొర్రూర్ అర్బన్ మండల అధ్యక్షుడు ఫైండ్ల రాజేష్ ఆధ్వర్యంలో స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ మండల ముఖ్య నాయకులు బూత్ అధ్యక్షులు ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది మండల అధ్యక్షుడు ఫైండ్ల రాజేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో ఈ దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారు మున్సిపాలిటీలు అత్యంత అభివృద్ధి చెందాలంటే భారతీయ జనతా పార్టీ తోనే సాధ్యమవుతుందని అందుకే భారతీయ జనతా పార్టీకి తోరూర్ పట్టణ ప్రజలు ఓటు వేయడానికి రెడీగా ఉన్నారని ఉన్నారు తొర్రూర్ మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ లో 16 వార్డుల నుంచి పోటీ చేయడానికి రెడీగా ఉన్నారని అన్నారు తొర్రూరు మున్సిపాలిటీ చైర్మన్ కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె కుమార్ ,జిల్లా నాయకులు అలిసేరి రవిబాబు ,మండల ప్రధాన కార్యదర్శి నడిగడ్డ సందీప్, చలువాది సత్యనారాయణ, తొర్రూరు పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు దూకుంట్ల విజయ, నర్కుటి చలపతి ,రాజు గంధం ,తూర్పాటి సాయి ముఖేష్, రాయపురం రాజ్ కుమార్ ,బొమ్మ రాతి రాజ్ కుమార్, తాటి జగదీష్ ,శ్రీనివాస్ చారి, ధరావత్ తేజస్ ,బీజేవైఎం నాయకులు కాగు నవీన్ ,నూకల నవీన్, శీలం శ్రీనాథ్ బొల్లు ప్రవీణ్ ,తూర్పాటి వెంకటేశ్వర్లు, కుమ్మరి కుంట్ల శ్రీకాంత్ ,మచ్చ ఉదయ్, తూర్పాటి మోహిత్ ,రాజు విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# బాంబ్ చికెన్ షాప్ ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మంత్రి సీతక్క



**ములుగు బ్యూరో,జనవరి04(జనం సాక్షి):** ములుగు జిల్లా తాడ్వాయి మండలం లోని మేడారం లో జంపన్న వాగు దగ్గర మహిళా సంఘాల ఆధ్వర్యంలో మొట్ట మొదటి సారిగా మేడారం జాతరలో ఏర్పాటు చేసిన ఆరోగ్యం, నాణ్యమైన ఆయిల్ లేని బ్యాంబో చికెన్ షాప్ ను మంత్రులు ప్రారంభించారు.ఈ షాపుపెట్టిన సభ్యులు కె.సంధ్య,బి.రజిత ఎస్ హెచ్ జి సరస్వతి,వివో ఆంజినేయఇలాంటివి ఇంకా 10 బాంబ్ చికెన్ షాపులను మేడారం పరిధిలో ప్రారంభం కానున్నాయి.ఈ సారి మేడారం జాతరలో 485 షాప్స్ మరియు 84 జాతర దారిలో ప్రారంభం కానున్నాయి.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాస్ రావు,అడిషనల్ డిఆర్డిఓ గొట్టె శ్రీనివాస్, డిపిఎమ్ లు, ఏపీఎం లు,సిసి లు మరియు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

**సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్**



**ఆత్మకూర్, జనవరి 4 (జనం సాక్షి):** ఆత్మకూరు పోలీస్ స్టేషన్ కేంద్రంలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంచి భద్రత చైతన్యం కల్పించేందుకు రోడ్డు భద్రత సైబర్ అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో స్టేషన్ ఆవరణ లో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వాహనదారులు అధిక వేగం, త్రిబుల్ రైడింగ్ చేయడం హెల్మెట్ లేకుండా ప్రయాణించడం మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం వంటి చర్యలు ప్రమాదకరమని హెచ్చరించారు. రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు పాటించడం ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. అలాగే సోషల్ మీడియా లేదా ఆన్లైన్ లావాదేవీల సమయంలో అపరిచిత లింకులు ఓపెన్ చేయకుండా జాగ్రత్త పడాలని వ్యక్తిగత బ్యాంకు వివరాలు ఎవరికీ ఇవ్వకూడదని సూచించారు. యువత నేరాల బారిన పడకుండా అవగాహన పెంపొందిం చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతి, ఏఎస్ఐ రవీంద్ర చారి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.